



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక : 79 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ మంగళవారం 23 డిసెంబర్ 2025


# గులాబీ గళం..

# మళ్ళీ వినిపిస్తుందా?



అక్షరవిజేత ఎడిటర్ డా.బి,అనిల్ కుమార్/ హైద్రాబాద్

తెలంగాణ రాజకీయ యవనికపై కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఒక అనివార్య శక్తి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని శాసించిన ఆయన, గత అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత కొంతకాలం మౌనాన్ని ఆశ్రయించారు. అయితే, ప్రజాస్వామ్యంలో ఏ మౌనమైనా తాత్కాలికమే. ఇప్పుడు ఆయన మళ్ళీ ప్రజా క్షేత్రంలోకి రావాలని నిర్ణయించుకోవడం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. ఒక బలమైన ప్రతిపక్ష నేతగా ఆయన పునరాగమనం ప్రస్తుత రాజకీయ ముఖచిత్రాన్ని ఏ విధంగా మార్చబోతోంది?



**మౌనం వెనుక మథనం**

ఓటమి తర్వాత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారన్న విమర్శలు వచ్చాయి. కానీ, ఆ మౌనం వెనుక లోతైన విశ్లేషణ, వ్యూహరచన ఉన్నాయని ఆయన తాజా కదలికలు స్పష్టం చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, ముఖ్యంగా రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోలు వంటి అంశాలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తన వైపు తిప్పుకోవడానికి ఆయన సిద్ధమవుతున్నారు. ఒక ఉద్యమ నేతగా ప్రజల నాడి తెలిసిన కేసీఆర్, ఇప్పుడు అదే అస్త్రాన్ని ప్రయోగించబోతున్నారు.

**సవాళ్ళ మధ్య సమరం**

కేసీఆర్ రీ ఎంట్రీకి మార్గం అంత సుగమంగా ఏమీ లేదు. ఒకవైపు దూకుడుగా ఉన్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, మరోవైపు తెలంగాణలో పాగా వేయాలని చూస్తున్న బీజేపీ. ఈ రెండు శక్తుల మధ్య బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవడం కేసీఆర్‌కు పెను సవాలే. పార్టీ నుంచి వలసలు పెరగడం, కేడర్‌లో నైరాశ్యం అలుముకోవడం వంటి పరిస్థితుల్లో ఆయన రాక పార్టీకి 'సంజీవని' లాంటిదే. కానీ, పాత తప్పులను దిద్దుకుంటూ, సరికొత్త పంథాలో ప్రజలకు చేరువ కావాల్సి ఉంటుంది.

**ప్రజాస్వామ్యానికి బలం**

ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉండటం ఆరోగ్యకరమైన పరిణామం. ప్రభుత్వం చేసే లోపాలను ఎత్తిచూపడానికి, ప్రజా సమస్యలపై గళమెత్తడానికి ఒక అనుభవం ఉన్న నాయకుడి అవసరం ఎంతైనా ఉంది. కేసీఆర్ కేవలం రాజకీయ విమర్శలకే పరిమితం కాకుండా, నిర్మాణాత్మకమైన సూచనలతో ప్రభుత్వానికి దిశానిర్దేశం చేస్తే అది రాష్ట్ర అభివృద్ధికి మేలు చేస్తుంది. కేసీఆర్ రాక కేవలం ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదుబీ అది తెలంగాణ రాజకీయాల్లో సమతూకాన్ని మళ్ళీ పునరుద్ధరించే ప్రక్రియ. ఆయన మాటల్లోని పదును, వ్యూహాల్లోని చతురత మళ్ళీ క్షేత్రస్థాయిలో ఏ మేరకు పనిచేస్తాయో కాలమే నిర్ణయించాలి. ఏది ఏమైనా, తెలంగాణ రాజకీయాల్లో 'రెండో అంకం' మొదలైందనేది మాత్రం స్పష్టం.

# ఏపీ రాజధానికి 2024 నుంచి చట్టబద్ధత

**-: కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని**

భవిష్యత్తులో రాజధాని అమరావతిని ఎవరూ కదిలించకుండా శాశ్వత చట్టబద్ధత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. 2024 నుంచే ఈ చట్టబద్ధత అమల్లోకి వస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే అటార్నీ జనరల్‌తో చర్చలు జరిగాయని చెప్పారు.తాడేపల్లిలోని తన నివాసంలో నిన్న మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. అమరావతికి త్వరలో ప్రత్యేక పిన్‌కోడ్, ఎస్‌టిడీ, ఐఎస్‌డీ కోడ్‌లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. విభజన చట్టం ప్రకారం అమరావతికి కేటాయించిన కేంద్ర సంస్థలతో చర్చలు జరిపి, వాటి కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాను పర్యవేక్షిస్తున్న తపాలా శాఖ కేంద్ర కార్యాలయ పనులు మూడు నెలల్లోనే ప్రారంభమవుతాయని వెల్లడించారు.రాజధాని ప్రాంతంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ వారిలో సంతృప్తి కలిగిస్తున్నామని ఆయన అన్నారు. రాజధానిలో జనసాంద్రతను పెంచేందుకు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షిస్తామని, అలాగే కొన్ని ఐటీ కంపెనీల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చిస్తానని పెమ్మసాని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ కాంప్లెక్సులు, హైకోర్టు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐఏఎస్ అధికారులు, సిబ్బంది నివాస సముదాయాలను రెండేళ్లలో పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైలు, రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు ఎల్‌పీఎస్ లేఅవుట్ల పనులు వేగవంతం చేస్తున్నామని చెప్పారు.ప్లాట్ల పరిమాణాలను తగ్గిస్తే హైదరాబాద్‌లోని మరో పాతబస్తీగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలా కాకుండా వరల్డ్ క్లాస్ సిటీగా రాజధానిని నిర్మించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని, అందుకు అందరూ సహకరించాలని పెమ్మసాని విజ్ఞప్తి చేశారు

# పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పని చేశాయి: మంత్రి జూపల్లి కృష్ణారావు

**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రెఫరెండమని కేటీఆర్ చెప్పారని గుర్తు చేసిన మంత్రి**

**-బీఆర్ఎస్ పార్టీ కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలి ఉందని ఎద్దేవా**

**-బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు చేసి ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదని విమర్శ**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కలిసి పనిచేశాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా మూడింట ఒక వంతు సీట్లు కూడా గెలవలేకపోయాయని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క రెండేళ్ల పాలనకు రెఫరెండమని స్వయంగా కేటీఆర్ పేర్కొన్నారని ఆయన గుర్తు చేశారు. తమ ప్రభుత్వంపై కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలు సరికాదని ఆయన అన్నారు.గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత అధికారంలోకి రాగానే తోలు తీస్తానని కేసీఆర్ చెబుతున్నారని, కానీ ఆ పార్టీ కండలు కరిగిపోయి తోలు మాత్రమే మిగిలి ఉందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ బలహీనపడిందని, పార్టీ ప్రతిష్ఠను కాపాడుకోవాలనే విషయం కేసీఆర్‌కు అర్థమైందని అన్నారు. కేసీఆర్ బయటకు వచ్చింది పాలమూరు ప్రాజెక్టు గురించి కాదని, బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠ కోసమని విమర్శించారు.బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు చేసి ఏ ప్రాజెక్టునూ పూర్తి చేయలేదని ఆయన మండిపడ్డారు. 2023 ఎన్నికల సమయంలో ఒక మోటార్ ఆన్‌చేసి పాలమూరు ప్రాజెక్టు జాతికి అంకితమని చెప్పారని, కానీ నీటి కేటాయింపులు, అనుమతులు లేకుండానే ఆ పని చేశారని ఆరోపించారు. పర్యావరణ అనుమతులు తీసుకుంటేనే మన నీళ్లు మనం వాడుకునే పరిస్థితి ఉంటుందని ఆయన పేర్కొన్నారు



# జోక్యం చేసుకోలేం- హైకోర్టు

**-డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం**



జీహెచ్ఎంసీ వార్డుల పునర్వ్యవస్థీకరణకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. డివిజన్ల పునర్విభజనను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టులో విచారణ జరిగింది.

జీహెచ్ఎంసీలో డివిజన్ల సంఖ్యను 150 నుంచి 300కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిని సవాల్ చేస్తూ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలైంది. ఎంసీహెచ్ఆర్‌డీలో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సమర్పించిన నివేదిక ఆధారంగా వార్డుల పునర్విభజన చేశామని ప్రభుత్వం తెలిపింది. అయితే ఆ నివేదికను బహిర్గతం చేయలేదని, అభ్యంతరాల స్వీకరణకు తగినంత గడువు ఇవ్వలేదని పిటిషనర్ తరఫు న్యాయవాదులు వాదించారు.

చట్టపరిధిలోనే డీలిమిటేషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసినట్లు ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇటీవల కోర్టుకు వివరించారు. సమాచారం ఇప్పటికే వెబ్‌సైట్‌లో ఉంచామని, ఇప్పటి వరకు అందిన 3,100 అభ్యంతరాలను పరిష్కరిస్తున్నామని ప్రభుత్వం కోర్టుకు తెలియజేసింది.

# అదానీ, అంబానీల కోసమే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారు: సీతక్క

**-జీ రామ్ జీ చట్టాన్ని తీసుకురావడంపై సీతక్క ఫైర్ -గాంధీ పేరు తీసేసి ఆయనను మరోసారి హత్య చేశారన్న సీతక్క**

**-పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానం చేస్తామని వెల్లడి**

జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో వీబీ జీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడంపై విపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా తెలంగాణ మంత్రి సీతక్క ఈ అంశంపై మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టానికి కేంద్రం మహాత్మా గాంధీ పేరును తీసేసి, ఆయనను మరోసారి హత్య చేసిందని అన్నారు. గాంధీ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.

అదానీ, అంబానీల మైనింగ్ తవ్వకాలకు కూలీలను సరఫరా చేసేందుకే ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేశారని సీతక్క మండిపడ్డారు. ఈ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని అన్ని గ్రామాల్లో తీర్మానాలు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని తెలిపారు. ఈ నెల 27 లేదా 28 తేదీలో ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. వెట్టి చాకిరీ నుంచి విముక్తి కల్పించేందుకు, వలసలను అరికట్టేందుకు గత యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే... ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి ఉరి వేసిందని దుయ్యబట్టారు.






# కొలువుతీరిన మహేశ్వరం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం

**- మహేశ్వరం గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన మునగపాటి నవీన్-మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా**









అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహేశ్వరంలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మునగపాటి నవీన్ భారీ మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులు ప్రమాణ స్వీకారం చేశారు, అందులో భాగంగా మహేశ్వరం మండల కేంద్రంలో మహేశ్వరం గ్రామపంచాయతీలో మహేశ్వరం ఎంపీడీవో శైలజా రెడ్డి, మహేశ్వరం సర్పంచ్ గా మునగపాటి నవీన్ ప్రమాణస్వీకారం చేయించారు, ఆయనతోపాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మునగపాటి నవీన్ తో పాటు పాలకవర్గంతో కలిసి భారీగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ మహేశ్వరం గ్రామాన్ని అన్ని గ్రామ పంచాయతీలకు భిన్నంగా ఆదర్శవంతమైన గ్రామపంచాయతీగా అభివృద్ధి చేస్తానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం చేస్తానని గ్రామాభివృద్ధి లక్ష్యంగా పని చేస్తానని నవీన్,అన్నారు. పేద ప్రజల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం చేస్తూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తారని అన్ని గ్రామ పంచాయతీల కన్న మహేష్ పంచాయతీ ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ జోరల రమేష్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గంగారం గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మునవత్ దేవేందర్ నాయక్





అక్షర విజేత మహేశ్వరం

మహేశ్వరం మండలం గంగారం లో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రమాణ స్వీకారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది . మహేశ్వరం మహేశ్వరం మండలం గంగారం గ్రామం నుంచి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ వార్డు సభ్యులు అందరిని ప్రత్యేక అధికారి స్పెషల్ ఆఫీసర్ హాజరై వీరిని ప్రమాణస్వీకారం చేయించారు . ఈ సందర్భంగా సర్పంచి గా ఎన్నికైన ము నవత్ దేవేందర్ నాయక్, తో పాటు ఉప సర్పంచ్ మహేందర్. వార్డ్ మెంబర్స్ కు ప్రమాణం చేస్తూ శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగానికి నిజమైన విధేయత కలిగి ఉంటానని, భారతదేశ సార్వ బౌ మత్వం, ఏకత్వన్నీ కాపాడుతానని, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 దాని కింద రూపొందించిన నియమా నిబంధన ప్రకారం, నా విధులు బాధ్యతలు భయము పక్షపాతము లేకుండా నిష్టతతో నిజాయితీతో నిర్వహిస్తానని ప్రమాణం చేశారు . అనంతరం గంగారం. మైలార్ బై తండా. గంగారం తండా. భారీ ర్యాలీతో సర్పంచ్ మునావాత్ దేవేందర్ నాయక్ గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.అంతేకాకుండా గ్రామప్రజలందరూగెలిపించినందుకు వాళ్ల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉంటానని తెలిపారు. ప్రతి గడపగడపకు తిరిగి సమస్యలు అడిగి తెలుసుకుంటానని గంగారం గ్రామ పంచాయతీని గ్రామాన్ని మన అందరం కలిసి చక్కదిద్దుకొని అభివృద్ధి చేసుకుందామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు. కార్యకర్తలు. గ్రామ వార్డు సభ్యులందరూ, పంచాయతీ కార్యదర్శి , గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో అకాడమిక్ ఉత్సవాలు









అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : భారతదేశ గొప్ప గణితజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని కాకతీయ విద్యా సంస్థల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఘనంగా "అకాడమిక్ మహోత్సవం" నిర్వహిస్తున్నారు. నగరంలోని ఆర్మూర్ రోడ్ లో గల ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ మహోత్సవంలో భాగంగా విద్యార్థుల మేధస్సు, నైపుణ్యాలను పెంపొందించేందుకు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నోత్తరాల వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విద్యాసంస్థల చైర్ పర్సన్ విజయ లక్ష్మి, డైరెక్టర్ రజనీకాంత్, రామోజీరావు, రాజా తేజస్విని హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ రజనీకాంత్ మాట్లాడుతూ కాకతీయ విద్యాసంస్థలు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. జాతీయస్థాయి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. అలాగే క్రీడలలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, ప్రతి సంవత్సరం నిర్వహించే క్రీడోత్సవాలతో పాటు అత్యున్నత విద్యా ప్రమాణాలు కలిగిన సిలబస్ ఆధారంగా విద్యార్థుల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక ఐఐటి సిలబస్ ఆధారంగా గణిత ప్రతిభను పరీక్షించేందుకు మ్యాథ్స్ రత్న, భాషా నైపుణ్యాలను వెలికితీయడానికి స్పెలతాన్, విద్యార్థులు తమ ఆలోచనలను క్రమబద్ధంగా వ్యక్తపరచేందుకు టెడ్ కాకతీయ, అన్ని సబ్జెక్టుల్లో పోటీ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు క్విజతాన్ వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. నిజామాబాద్ పట్టణంలో తొలిసారిగా ఈ తరహా అకాడమిక్ మహోత్సవం నిర్వహించడం గర్వకారణమని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన సుభాష్ నగర్ క్యాంపస్ బృందాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తున్న లెక్చరర్లు, ఉపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల వివిధ ప్రిన్సిపాల్స్, నాన్ అకాడమిక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా తమ ప్రతిభను ప్రదర్శించారు.

# గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తాం

**మర్కూక్ మండలంలో బాధ్యతలు స్వీకరించిన సర్పంచులు లు ఉపసర్పంచ్ లు వార్డ్ సభ్యులు**

అక్షర విజేత గజ్వేల్



సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలంలోని 16 గ్రామాల గ్రామ పంచాయతీ కార్యాలయలలో సోమవారం స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు శివార్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ అంగడి కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి పాతూరు గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాసు ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ నారన్న గారి కవిత రామ్మోహన్ రెడ్డి మర్కూక్ గ్రామ సర్పంచ్ బుల్లె రాణి మల్లేష్ భవనందాపూర్ గ్రామ సర్పంచ్ నరిగే సత్తమ్మ, రమేష్, ఎర్రవల్లి గ్రామ సర్పంచ్ కవితా రామ్మోహన్ రెడ్డి, అంగడికిష్టాపూర్ గ్రామ సర్పంచ్ కొండల్ రెడ్డి, నరసన్నపేట గ్రామ సర్పంచ్ బాల్ నరసయ్య, పాతూరు గ్రామ సర్పంచ్ భారతి శ్రీనివాస్, గణేష్ పల్లి గ్రామ సర్పంచ్ రామ్ రాజ్, గంగాపూర్ గ్రామ సర్పంచ్ శ్యామల ప్రవీణ్, మర్కుక్ గ్రామ సర్పంచ్ రాణి మల్లేష్, పాములపర్తి సర్పంచ్ భవాని, బాలకిషన్ దామరకుంట సర్పంచ్ పత్తి నర్సింలు, కాశిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ కరకపట్ల గ్రామ సర్పంచ్ కవిత నర్సింలు వరదరాజ పూర్ గ్రామ సర్పంచ్ కిష్టయ్య ఇప్పలగూడెం గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి చేబర్తి గ్రామ సర్పంచ్ ర్యాకం యాదగిరి ఉప సర్పంచ్ లు వార్డు మెంబర్స్ లను అధికారికంగాప్రమాణ స్వీకారాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు సర్పంచులను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేస్తామని గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తామని గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.గ్రామాలను అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యలను తీరుస్తామని అని అన్నారు .

# ముదిమాణిక్యం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**-గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా : బోయిని రమేష్**





అక్షర విజేత: చిగురుమామిడి

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం గ్రామంలో సోమవారం గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి తహసీల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బోయిని రమేష్,ఉప సర్పంచ్ పూదరి పరశు రాములు,వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బోయిని రమేష్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వ పథకాలను అర్హులందరికీ అమలు చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. పలువురు నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించారు.అనంతరం గ్రామ పంచాయతీ పాలకవర్గం,ప్రజలు ర్యాలీగా గా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్,పోతరాజు మునీందర్, దొనపాటి స్రవంతి, పూదరి రేణుక, వేల్పుల శ్రీకాంత్,పచ్చిమట్ల జగన్,కాదసు సరస్వతి, బోయినీ రేణుక, జేరిపోతుల పరశురాములు,పంచాయతీ కార్యదర్శి బండారి అరుణ్ కుమార్ వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ కు సన్మానం

అక్షర విజేత: చిగురుమామిడి



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లోని ముదిమాణిక్యం గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచ్ బోయిని రమేష్, వార్డు సభ్యులను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు జేరిపోతుల రాజు, ఎనగందుల మధుకర్, జేరిపోతుల వెంకటేష్,జేరిపోతుల కుమార్,బోయిని కృష్ణ,మహేందర్, బోయిని సురేష్, కోల శ్రీను, బోయిని అనిల్, బోయిని తరుణ్, శ్రవణ్, వినయ్, కట్ల అంజి, బోయిని అరుణ్,కోల అరవింద్, హరీష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నాగదేవత ఆలయానికి విరాళాలు

అక్షరవిజేత మామడ: మండలం లోని పొన్కల్ గ్రామ గోదావరితీరం లో సదర్మాట్ పరిసరాలలో నూతనంగా నిర్మిస్తున్న నాగదేవత హనుమాన్ ఆలయాలకు పలువురు దాతలు తమ శక్త్యానుసరం విరాళాలు అందించడానికి ముందుకొస్తున్నారు.కాగా సోమవారం రోజున వెల్లుల్ల గ్రామానికి చెందిన ఉత్కం లతా శ్రీనివాస్ దంపతులు, నూతన ఆలయ నిర్మాణానికి పదివేల రూపాయలు విరాళంగా అందించారు.

అదేవిధంగా పాత తర్లపాడు గ్రామానికి చెందిన మాదాసు నర్సవ్వ లక్ష్మణ్ దంపతులు తమ వంతు విరాళంగా ఎనిమిది గ్రాముల విలువైన బంగారు గొలుసు బహుమానం గా ఇవ్వడం జరిగింది.

గోదావరి తీరాన గత ఇరవై సంవత్సరాలుగా పూజలందుకున్న నాగదేవత హనుమాన్ మందిరాలు సదర్మాట్ బ్యారేజి నిర్మాణం తో ముంపునకు గురికావడం తో పునర్నిర్మిస్తున్న ఆలయాలకు దాతలు,భక్తులందించే విరాళాల ద్వారా ఆలయాలను గత వైభవం స్ఫురణకు వచ్చే విధంగా మరింత దివ్యంగా నిర్మించవచ్చని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.




### తన భర్త మరణానికి కారకులైన వారిపై కేసులు నమోదు చేయాలి

**-ఎస్పీకి ఫిర్యాదు చేసిన బాధితురాలు**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : తన భర్త దొంగతనంగా చెరువులో చేపలు పడుతున్నారని కొందరు పథకం ప్రకారం హత్యకు పాల్పడ్డారని వారిపై కేసులు నమోదు చేయాలని బాధితురాలు కామారెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలం ఎల్లారాంతాండకు చెందిన జాదవ్ సంతోష్ ఈ నెల 14న పుల్కల్ చెరువులో శవమై తేలాడు. తన భర్త జాదవ్ సంతోష్ ను గ్రామానికి చెందిన అక్కమ బాలబోయి, పెద్దోళ్ళ చిన్నసాయిలు, చిన్నోల సాయిబోయి, నర్సబోయిలు, తదితరులపై దొంగతనంగా రాత్రివేళ తమ చెరువులో చేపలు పడుతున్నాడని చంపేశారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు బిచ్కుంద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే తన భర్త ఈతరాకుండా నీటమునిగి చనిపోయాడని ఎఫ్ఐఆర్ చేశారని వాపోయింది. తన భర్త మరణానికి కారకులైన వారిపై కేసులు నమోదు చేయాలని ఎస్పీని కోరారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పోస్టుమార్టం రిపోర్టు వచ్చిన అనంతరం కేసును విచారించి చర్యలు తీసుకుంటామని కోరారు.

అక్షర విజేత
మంగళవారం 23 డిసెంబర్ 2025

# ఘనంగా పాములపర్తి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**-నూతన సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ బాధ్యతలు స్వీకరణ -ఉప సర్పంచ్ గా జుట్టు సుధాకర్ బాధ్యతలు స్వీకరణ**

**-వార్డు సభ్యులు 12 మంది బాధ్యతలు స్వీకరణ**

అక్షర విజేత గజ్వేల్
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం రోజు ఘనంగా నిర్వహించారు.మొదటగా వేద పండితులతో పూజలు నిర్వహించి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నూతన సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్,12 మంది వార్డు సభ్యులు మండల ప్రత్యేక అధికారి యండి.పాషా,గ్రామ కార్యదర్శి ప్రవీణ్ ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో గ్రామ సర్పంచ్ బాధ్యతను అప్పగించిన పాములపర్తి గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజల సేవకుడిగా పనిచేస్తూ గ్రామ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తానని ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాజీ నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హరి పంతులు,మండల బిసి సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ నూతన గ్రామపంచాయతీ పాలకవర్గానికి మొదటగా శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు పనిచేయాలని,పార్టీలకు అతీతంగా అందరూ మిత్రభావంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ జిల్లాలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిన్న బోయిన మల్లేశం,మ్యాకాల శ్రీనివాస్,దండు కరుణాకర్,మంగి కిషన్,దేగల ప్రభాకర్,నిరుడి రాజు,చెక్కల వరలక్ష్మి తాడూరి నవనీత,కొండనోళ్ళ లక్ష్మి,ఊళ్లే లావణ్య,కొండనోళ్ళ లక్ష్మి వారితో పాటు నాయకులు బేతి నరేందర్



రెడ్డి,పిట్ల సత్యనారాయణ,చెక్కల రాములు,రాములు స్వామి,కిష్టయ్య గౌడ్,పోచయ్య గౌడ్,ఎడెల్లి మల్లేశం,చెక్కల చంద్రం,రాజేష్ గౌడ్,నర్సింగరావు,నరసింహారెడ్డి,రవి,శ్రీనివాస్ గౌడ్,దుర్గాప్రసాద్ గౌడ్,మధుసూదన్ రెడ్డి,అజయ్,వెంకటేష్,నాగశేఖర్,లక్ష్మణ్,చంద్రశేఖర్,మురళి,కరుణాకర్,యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## దానంపల్లిగ్రామసచివాలయంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం

అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండల పరిదిలోని దానంపల్లి గ్రామ సచివాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శి నరేందర్,ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి కట్ట శంకర్,ఉప సర్పంచ్ నర్వ సంగయ్య,వార్డ్ సభ్యులను అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కట్టా శంకర్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు. ఎటువంటి భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు.గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు.అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## సాధన కుటీర్‌లో వాలీబాల్ టోర్నమెంట్.

**విజయం సాధించిన కళాశాల విద్యార్థులకు బహుమతులు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
వందేమాతరం శతాబ్దిన్నర, సత్యసాయి 100వ జయంతి సందర్భంగా కేవలం కళాశాల విద్యార్థుల కోసం సాధన కుటీర్ వేదికగా చంద్ర అతని టీమ్ నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సంపూర్ణం అయింది. అతి తక్కువ సమయంలో అద్భుత స్పందనతో వివిధ కళాశాలల నుండి 20 టీమ్స్ పాల్గొన్నాయి.ఆహ్లాదకర వాతావరణంలో ఉదయం నుండి సాయంత్రం వరకు పోటీలు నిర్వహించబడ్డాయి. మాత పితరుల సేవాసదనం నుండి మాజీ నేషనల్ ఖో ఖో ఆటగాడు జానకి రావ్, విశ్రాత అక్టోపస్ సీఐశ్రీనివాస్ రావు అతిథులుగా పాల్గొని బహుమతులు ప్రదానం చేశారు. మొదటి బహుమతి గురునానాక్ యూనివర్సిటీకి, ద్వితీయ బహుమతి సిద్దార్థ ఇంజనీరింగ్ కాలేజీకి, తృతీయ బహుమతి సోషల్ వెల్ ఫేర్ జూనియర్ కాలేజ్ ఇబ్రహీంపట్నం కు అందజేశారు. అద్భుతంగా విరమించిన చంద్ర అతని టీమ్, కార్యక్రమానికి సహకరించిన మాత పితరుల సేవాసదన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.



## ప్రజావాణికి 68 ఫిర్యాదులు



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 68 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సాయన్నలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో కొలువుదీరిన నూతన సర్పంచ్ లు... పాలకవర్గం



అక్షరవిజేత మామడ:
మండలంలోని ఇరవై ఏడు గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గాలు సోమవారం రోజున కొలువు దీరాయి.మండలం లోని ఆయా గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,వార్డు సభ్యులచే ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.మండలం లోని పొన్కల్ గ్రామంలో చిట్యాల లక్ష్మి సర్పంచ్ గాను, పార్పెల్లి రాజా రెడ్డి ఉపసర్పంచ్ గా పద్నాలుగు మంది వార్డు సభ్యులు గా ప్రమాణస్వీకారం చేశారు.ఈసందర్భంగా గ్రామపెద్దలు చిక్యాల హరీష్ రావు,నాయకులు కాలగిరి గంగారెడ్డి, రేషన్ డీలర్ల సంఘం ప్రధానకార్యదర్శి షేక్ మౌలానా తదితరులు నూతన పాలకవర్గానికి అభినందలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలే తమ కార్యాచరణగా ముందుకు సాగాలి.

**నూతన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు.**



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నూతనంగా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్ మెట్ మండలాల పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎలిమినేడు గ్రామంలో నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి నూతన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని, అందుకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలే తమ కార్యాచరణగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జంగం రేణుక శ్రీనివాస్ ప్రమాణస్వీకారం

**-ఉప సర్పంచ్ ఎర్ర రాజా గౌడ్**



అక్షర విజేత, పెద్ద శంకరంపేట:
మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా జంగం రేణుక శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ పంచాయితీ కార్యాలయం లో ప్రమాణస్వీకారం చేయించారు.. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని గ్రామ ప్రజల మధ్య ప్రతిజ్ఞ చేశారు. ఉప సర్పంచ్ గా ఎర్ర రాజు గౌడ్ వార్డ్ మెంబర్లు పాల్గొని గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని ప్రమాణస్వీకారం చేశారు.అనంతనం సర్పంచ్. ఉప సర్పంచ్లకు వార్డ్ మెంబర్ కు శాలువాలతో సన్మానించిన ఎమ్మార్వో శ్రీనివాస్,ఈవో వెంకట రాములు,మండలంలో ఆయా గ్రామ పంచాయతీకార్యాలయాలలోసర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

## చేబర్తి గ్రామ సచివాలయంలో సర్పంచ్ ర్యకం యాదగిరి ప్రమాణ స్వీకారం,



అక్షర విజేత గజ్వేల్
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిదిలోని చేబర్తి గ్రామ సచివాలయంలో సోమవారం స్పెషల్ ఆఫీసర్ జి.సరిత, పంచాయతీ కార్యదర్శి సిద్దేశ్వర్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి ర్యకం యాదగిరి, ఉప సర్పంచ్ బొగ్గుట శ్రీకాంత్, వార్డ్ సభ్యులు బబ్బూరి అనిల్ గౌడ్,పోయిల లావణ్య, ఆంజనేయులు, చెమ్మని రాజు, పాలే శేఖర్, బొమ్మని శ్యాంసుందర్, లింగని కనకయ్య, కుంటకము లక్ష్మి,నర్సింలు,విజయ, నర్సీములు, అనురాధ, నాగరాజు, లను అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ర్యకం యాదగిరి, మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలను అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా కృషి చేస్తానని అన్నారు .అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపా రు.అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,యువకులు మహిళలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## కారేగాం తాండ పాలకవర్గం ప్రమాణస్వీకారం




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :చందూర్ మండలం కారేగాం తాండా నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డా. రమావత్ లాల్ సింగ్, ఉపసర్పంచ్ తారాచంద్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం సందర్భంగా మహిళ వార్డు సభ్యులు ఇందిరమ్మ కానుకగా ఇచ్చిన చీరలతో ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడాలి-ఎమ్మెల్యే ఏలేటి.

అక్షరవిజేత మామడ:గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సర్పంచులు నిరంతరం పాటుపడి గ్రామ రూపురేఖలు మార్చడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ తరపున గెలుపొందిన 6 గ్రామాల సర్పంచ్, వార్డు సభ్యులను సోమవారం మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలను తీర్చాలని, ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-.రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సన్నాహక ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం హైదరాబాద్ నుండి ఎన్నికల విభాగం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలు, ఏ.ఈ.ఆర్.ఓలతో ఎస్ ఐ ఆర్ సన్నాహక ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలు చేయనున్న దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్దిష్ట గడులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే వారంలోగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియలో స్పష్టమైన ప్రగతి కనిపించాలన్నారు. మ్యాపింగ్ ప్రక్రియతో పాటు ఓటర్ల జాబితాలో సరిగా లేని పాత ఫొటోలు, పేర్లు, జెండర్ వంటివి తప్పుగా ఉన్నట్లయితే ఫారం 8 ద్వారా సవరించాలని సూచించారు. ఎస్ ఐ ఆర్ సన్నాహక ప్రక్రియను వచ్చే జనవరి 13.లోగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే రూరల్ నియోజకవర్గాలలో పూర్తి చేశామని, అర్బన్ సెగ్మెంట్ లో వేగవంతంగా చేపట్టి గడువు లోపు పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహ సొసైటీలో ఘనంగా సపోజ్ క్రిస్మస్ వేడుకలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :
క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని స్నేహ సొసైటీ దివ్యంగుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్ స్ట్రక్షన్




దివ్యంగుల పాఠశాలల్లో క్రిస్మస్ పండుగ , ఏసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకోని ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పశువుల పాక, క్రిస్మస్ చెట్టు, అలంకరణ, విద్యార్థిని,విద్యార్థులు యేసు ప్రభు,మరియమ్మ, గొల్లలు, గొర్ల కాపరులు లాంటి విభిన్న వేషధారణలో అందంగా ముస్తాబై ఏసుప్రభు జననం, ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం సంబంధించి నాటక ప్రదర్శన ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ ఆరోన్, క్రిస్టియన్ సోదరులు హాజరై ప్రార్థన ద్వారా, ఏసుక్రీస్తు జననం సంబంధించి క్లుప్తంగా వివరించారు. ప్రేమ, శాంతి, ఆనందాన్ని పరోపకారికి సహాయం చేయడం లాంటి విషయాలపై క్లుప్తంగా వివరించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దివ్యాంగులు అయినప్పటికీ యేసు ప్రభు వేషధారణతో పాటు నాటక ప్రదర్శనలు తిలకించిన అధికారులతో పాటు ప్రతి ఒక్కరు సంతోషం వ్యక్తం చేశారు. యేసుక్రీస్తు దేవుని కుమారుడిగా, లోక రక్షకుడిగా జన్మించిన పవిత్ర దినంగా భావిస్తారని తెలిపారు. క్రిస్మస్ చెట్టు ఏర్పాటు, నక్షత్రాలు ఇళ్లను దీపాలతో అలంకరించడం లాంటివి ఎందుకు చేస్తారో క్లుప్తంగా వివరించారు.. ఈ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావాన్ని బోధిస్తుంది. సెమీ క్రిస్మస్ వేడుకలను



ముందుగా జరుపుకుంటారని తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల,ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక దివ్యాంగుల ప్రత్యేక పాఠశాల,ప్రిన్సిపాల్ రాజేశ్వరి, జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి, చర్చి పాస్టర్ రెవరెండ్ ఆరోన్ కమిటీ సభ్యులు తాటి వీరేశం గుప్తా, బాబా గౌడ్ , చర్చ్ కమిటీ కార్యదర్శి ప్రసన్నకుమార్, ప్రణయ్ కుమార్, జయపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం (బి)లో సర్పంచ్ ప్రమాణ స్వీకారం

**-హాజరైన రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : డిచ్ పల్లి మండలంలోని ధర్మారం (బి) గ్రామంలో నూతన సర్పంచ్గా గొట్టిపాటి వాసుబాబు, ఉపసర్పంచ్గా సల్మాన్తో పాటు 12 మంది వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి హాజరయ్యారు. నూతన పాలకవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ధర్మారం (బి)లో కాంగ్రెస్ పార్టీ 1079 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహిళలు, యువత, విద్యావంతులు కాంగ్రెస్ ప్రభుత్వ సుపరిపాలన పట్ల నమ్మకం ఉంచి విజయాన్ని అందించారని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతు న్నాయని వివరించారు. మహిళల అభివృద్ధి కోసం పావుల వడ్డీపై రుణాలు అందుబాటులోకి తెచ్చి వారికి ఆర్థిక బలాన్నందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవిస్తున్నారని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలసాని శ్రీనివాస్, ప ఎ సి ఎస్ డైరెక్టర్ రామకృష్ణ, నూతన పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదంకోరుతూ క్రిస్మస్ సందర్భంగా ఆటలు,డాన్స్, పాటలు,ముగ్గులు సాంస్కృతిక పోటీలు ...

రేపల్లె 22 12 25. కార్మిక సమస్యలపై నిరంతరం పోరాడే సిఐటియు అన్ని సందర్భాల్లో కార్మికుల్లో ఉంటుంది,ఐక్యత కొరకు ఆటలు...యువజన మైత్రికి బాటలు అనే ఉద్దేశంతో ప్రజసంఘాలుగా ఆటలు పోటీలు..అని సీఐటీయూ బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ అన్నారు..డాక్టర్ క్రాప.రాహుల్ కుమార్ ఆర్థిక సహకారంతో ప్రజాసంఘాలు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ ,భారత విద్యార్థి ఫెడరేషన్ ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భారత ప్రజాతంత్ర యువజన సంఘం గా ఆటలు, ముగ్గులు,సాంస్కృతిక పోటీలు రేపల్లె మండలం బేతపూడి గ్రామంలో నిర్వహించటం జరిగింది, గ్రామంలో అందరూ ఒక చోట సంతోషంగా గడపటానికి సాంస్కృతిక పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ పోటీల్లో యువతీ, యువకులు,విద్యార్థినీ విద్యార్థులు,మహిళలు అందరూ ఉత్సాహంగా పాల్గొనటం వల్ల పండగ వాతావరణం ఏర్పడింది. నిత్యం పోరాటాలు నిర్వహించే సిఐటియు అఖిల భారత మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న నేపథ్యంలో 2026 జనవరి 4వ తేదీన బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు,యువత చెడు మార్గాలు కాకుండా విద్యను ఉపయోగించుకుని అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు,డాన్స్, పాటలు,ముగ్గులు,రన్నింగ్ (బాలురు, బాలికలు 10సం?ల లోపు),లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్స్ (బాలబాలికలు %ు% మహిళలు),నడుస్తూ సూదిలో దారం,యువకులకు స్లోసైకిలింగ్ అన్ని విభాగలో మొదటి మూడు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ కార్యదర్శి కెవి. లక్ష్మణరావు,డివైఎఫ్ఐ అధ్యక్షులు సిహెచ్.ప్రకాష్,నాయకులు బి.నాగరాజు, సీఐటీయు



నాయకులు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కే.ఝాన్సీ, ఐద్వా నాయకులు దానమ్మ,సుదీప్తి, జె.ధర్మరాజు,కే.ఆశీర్వాదం,డి.అగస్టీన్, కె.రమేష్ ,సిహెచ్.దానియేలు, ఎస్ఎఫ్ఐ నాయకులు ఎం.సూర్య ప్రకాష్,వై.నవీన్, హేమ నాగశ్రీ, భవాని,తదితరులు పాల్గొన్నారు

# గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు అడ్డుకట్ట వేసేందుకు విస్తృత సోదాలు నిర్వహిస్తున్న జిల్లా పోలీస్ యంత్రాంగం

**-జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాలతో ఎర్నాకులం ఎక్స్ప్రెస్ ట్రైన్‌లో సోదాలు**
**-బాపట్ల, చీరాల, జీఆర్పీ, ఈగల్ సెల్, డాగ్ స్క్వాడ్‌లతో ఎస్‌బీ ఇన్స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో విస్తృత సోదాలు**
**-10 కేజీల గంజాయి స్వాధీనం, ఒక వ్యక్తి అరెస్ట్-గంజాయి అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు**
**-పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాం-గంజాయి క్రయవిక్రయాలు, రవాణాకు పాల్పడుతున్న 228 మందిపై షీట్లు ఓపెన్ చేశాము**
**-జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్**

బాపట్ల
జిల్లాలో ఎవరైనా గంజాయి క్రయవిక్రయాలు లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ గారు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్బీ%-%2 ఇన్స్పెక్టర్ ఎం.రాంబాబు ఆధ్వర్యంలో బాపట్ల, చీరాల పోలీసులు, జీఆర్పీ, ఈగల్ సెల్ సిబ్బంది, పోలీస్ జాగిలాలతో సంయుక్తంగా ఎర్నాకులం ఎక్స్ప్రెస్ ట్రైన్లో సోదాలు నిర్వహించడం జరిగింది. బాపట్ల నుంచి చీరాల వరకు నిర్వహించిన ఈ సోదాల్లో ఎర్నాకులం ఎక్స్ప్రెస్ ట్రైన్లో అక్రమంగా రవాణా చేస్తున్న 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది. అక్రమ రవాణాకు పాల్పడుతున్న కేరళ రాష్ట్రానికి చెందిన అసిన్ శిబూ (23) అనే వ్యక్తిని అరెస్ట్ చేయడం జరిగింది. ఇతడు విజయనగరం నుంచి కేరళకు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు పోలీస్ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో గంజాయి సంబంధిత కేసుల్లో అరెస్టైన నిందితులపై నిఘా ఉంచామని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. గంజాయి సంబంధిత కేసుల్లో పట్టుబడిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో షీట్లు తెరవడం జరిగిందని, ఇప్పటి వరకు 228 మందిపై షీట్లు ఓపెన్ చేసినట్లు తెలిపారు. యువత భవిష్యత్తును అంధకారంగా మార్చుతున్న గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని చెప్పారు. నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించడంతో పాటు, నిర్మానుష్య ప్రదేశాలు గంజాయి సేవించడానికి అనువుగా ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి వలన కలిగే అనర్థాల గురించి పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ట్రైన్లను కూడా క్రమం



తప్పకుండా తనిఖీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఎస్బి బి. 2 ఇన్స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో బాపట్ల నుంచి చీరాల రైల్వే స్టేషన్ వరకు ఎర్నాకులం ఎక్స్ప్రెస్ ట్రైన్లో పోలీస్, జీఆర్పీ, ఈగల్ సెల్ సిబ్బంది, పోలీస్ జాగిలాలతో సంయుక్తంగా నిర్వహించిన సోదాల్లో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న కేరళ రాష్ట్రానికి చెందిన అసిన్ శిబూ (23) ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుడిపై తదుపరి విచారణ కొనసాగుతున్నట్లు తెలిపారు.

# శివార్ వెంకటాపూర్ గ్రామ సచివాలయంలో సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ ప్రమాణ స్వీకారం,

అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిదిలోని శివార్ వెంకటాపూర్ గ్రామ సచివాలయంలో సోమవారం ఏఈ సుధీర్ పంచాయతీ కార్యదర్శి నవ్య ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థి తుమ్మల కనకయ్య ముదిరాజ్ ఉప సర్పంచ్ మానస ప్రకాష్ వార్డ్ సభ్యులు బచ్చల



శ్రీనివాస్ పుట్ట సత్తమ్మ సత్యనారాయణ పర్వతాలు పుట్ట మైపాల్ మద్ది మమత దస్తగిరి గడ్డం జీవన్ అనిల్ లను అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తుమ్మల కనకయ్య ముదిరాజ్ మాట్లాడుతూ నన్ను ఎన్నుకున్న గ్రామ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. త్రాగునీటి సమస్యలు, డ్రైనేజీ వ్యవస్థ,పారిశుద్ధ్యం, విద్యుత్ సౌకర్యాలు, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెడుతామని అన్నారు. అలాగే గ్రామ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వార్డు సభ్యుల సహకారంతో పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పారదర్శక పాలన అమలు చేస్తూ, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే పాలక వ్యవస్థను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. భేద భావాలు చూపకుండా అందరితో మమేకమై గ్రామ అభివృద్ధికి పాటుపడతానని గ్రామంలో ఎటువంటి సమస్యలు నెలకొన్న తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు,యువకులు మహిళలు అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉండాలి - మాజీ సర్పంచ్ రాములు గౌడ్

అక్షర విజేత గజ్వేల్ :
అంగడికిష్టాపూర్ గ్రామ పంచాయతీ నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్ 5 వాడు మెంబర్లను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ దుద్దెడ రాములు గౌడ్ వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అంగడికిష్టాపూర్,గ్రామపంచాయతీలో



నిర్వహించామని రాష్ట్రంలోనే ప్రథమ స్థాయిలో ఉండే విధంగా అభివృద్ధి చేశామని ఐదు సంవత్సరాల పదవీకాలంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉండి అంగడికిష్టాపూర్ గ్రామాన్ని రాష్ట్రంలోని మొదటి స్థానం కృషి చేయాలని ప్రజలకు విద్య,వైద్యం, బడులు గుడులు అన్ని విధాలుగా అభివృద్ధి చేసి రాష్ట్ర దృష్టిని మన గ్రామపంచాయతీ వైపు చూసే విధంగా అభివృద్ధి చేయాలని అదేవిధంగా తన సహకారం మరియు గ్రామ ప్రజలకు ఎల్లవేళల సేవలందిస్తానని రాబోయే రోజుల్లో కచ్చితంగా మన గ్రామంలో ఉన్న సమస్యలన్నీ తీర్చే విధంగా ఉపసర్పంచ్ గ్రామ వాడు సభ్యులు కృషి చేయాలని తెలిపారు. ఉప సర్పంచ్ సుదర్శన్ గౌడ్, మొదటివాడు గడిల స్వప్న వెంకటేష్, మూడో వాడు కుమ్మరి రమ్య వెంకటేష్, నాలుగో వాడు రాపోలు పద్మ రమేష్, ఆరోవాడు రాపోలు నాగరాజు గౌడ్, ఎనిమిదో వాడు లింగాన్ని శ్రీనివాస్ లకు గ్రామ యువకులు, పెద్దలు, మహిళల సమక్షంలో పెద్ద ఎత్తున దుద్దెడు రాములు గౌడ్ సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతల రామచంద్రం, దుండిగల్ శ్రీనివాస్ రెడ్డి, దుద్దెడ నరసింహులు, కుమ్మరి కనకయ్య, తిగుల లక్ష్మయ్య, గంధమాల యశోద, బాబు గౌడ్,నగేష్ గౌడ్, లింగని కిరణ్, కుమ్మరి ఆంజనేయులు, సంజయ్ కుమార్, కుమ్మరి చిన్న యాదగిరి, వినోద యాదగిరి గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కోలాహలంగా కొలువులు చేపట్టిన నూతన సర్పంచులు



అక్షర విజేత ఎర్రుపాలెం:
పంచాయతీ బాధ్యత లేక గ్రామాల సమగ్ర అభివృద్ధిలేక గత కొంతకాలంగా సతమతమవుతున్న గ్రామపంచాయతీలకు ఎట్టి కేలకు నూతన సర్పంచులు సోమవారం మండల వ్యాప్తంగా కొలువుల బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన పంచాయతీ సర్పంచులు బాధ్యతలు చేపట్టడంతో ప్రజల్లో ఒక్కసారిగా ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ఎర్రుపాలెం మండలం లోని 31 గ్రామపంచాయతీల పాలకమండలి సభ్యులు నూతన బాధ్యతలు చేపట్టి ర్యాలీలు, తీన్మార్ డప్పులతో మండల వ్యాప్తంగా ఆనంద ఉత్సవాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు, ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి, యరమల పూర్ణచంద్రారెడ్డి,కాంగ్రెస్ శ్రేణులు, ప్రతి సర్పంచి ప్రమాణ స్వీకారం లో పాల్గొని శుభాభినందనలు తెలిపారు. వెంకటాపురం బొగ్గుల గోవర్ధన్ రెడ్డి,జమలాపురం తుళ్లూరి నిర్మల కుమారి, ఎర్రుపాలెం నండ్రు అశ్విని, బనిగిండ్లపాడు బలుసు పాటి జయరాజు, మేనవోలు కోట కన్నమ్మ, తక్కెళ్ళపాడు ముక్కర రామకృష్ణారెడ్డి,పెగళ్ల పాడుఅనిల్ కుమార్, పెద్ద గోపవరం లక్కిరెడ్డి చెన్నమ్మ తదితర గ్రామ సర్పంచులు కొలువులు తీరారు



# డాక్టర్ లక్ష్మీ కృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలజాతీయ గణిత దినోత్సవ వేడుకలు

కావలి, డిసెంబర్ 22 బీ

శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ .డి.చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కావలి మండల విద్యాశాఖ అధికారిబండి గోవిందయ్య పాల్గొని, వారు మాట్లాడుతూ పేదరికం నుండి వచ్చి భారతదేశాన్ని గణిత విజ్ఞానంలో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన గణిత మేధావి శ్రీ శ్రీనివాస రామానుజన్ను స్ఫూర్తిగా తీసుకొని ఎదగాలని, తాను జీవించినంత కాలం తన జీవితాన్ని గణిత పరిజ్ఞానాభివృద్ధికి అంకితం చేసి, పట్టుదల కృషితో తన జీవితాన్ని అంకితం చేసిన గణిత మేధావి అని కొనియాడారు.వారి జీవిత విశేషాలు వివరిస్తూ ప్రపంచాన్ని గణిత విజ్ఞానంలో భారతదేశం వైపు చూసేలా చేసిన మహనీయుడిని గుర్తించుకుని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.

అనంతరం పదవ తరగతి 100 డేస్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాం పని తీరును పరిశీలించి, తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. మధ్యాహ్న భోజన పథకం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ



కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఐ వందేండ్ల పండుగను జయప్రదం చేయండి

**కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలి-సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి**

కరీంనగర్, డిసెంబర్ 22(

డిసెంబర్ 26 కి సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని 100 సంవత్సరాల దినోత్సవం రోజు కరీంనగర్ నగరంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి వందేళ్ల సిపిఐ త్యాగాలు విజయాలను, ప్రజలకు తెలియజేయాలని, కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసేందుకుసిపిఐ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం రోజున సిపిఐ కరీంనగర్ నగర కౌన్సిల్ సమావేశం పైడిపల్లి రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర, భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం సందర్భంగా జరిగిన పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఘనమైన చరిత్ర ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఎవరు పోటీ ఉండరు అనే ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం పోరాట ఉద్యమ చరిత్ర వక్రీకరిస్తుందని ఆయన ఆరోపించారు. సిపిఐ పార్టీ పుట్టి 100 సంవత్సరాల అయిందని ఇది దేశంలో పోరాటం చేసిన చరిత్ర ఏ పార్టీకి లేదని అన్నారు

బిజెపి పాలకులు కాంగ్రెస్ కి చెందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ను గొప్పగా చెప్పుకుంటుందని వల్లభాయ్ వల్లనే హైదరాబాద్ విలీనం అయ్యిందని చరిత్ర వక్రీకరిస్తుందని విమర్శించారు మద్దు మోయినుద్దీన్ బద్దం ఎల్లారెడ్డి రావినారాయణరెడ్డి సాయుధ పోరాటానికి పిలిపిచ్చారని అప్పటికీ పదిలక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు ప్రజలకు పంపిణీ చేశారని దీంతో హైదరాబాద్ కమ్యూనిస్టుల వసం అవుతుందనే భయంతోనే హైదరాబాదులో విలీనానికి ఒప్పందం జరిగిందని వారు గుర్తు చేశారు.

బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరిట దేశంలో మారణ హోమం సాగిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజాస్వామిక హక్కులు, జీవనోపాదులు,గౌరవ జీవితానికి ఉన్న హామీని అణిచివేస్తుండడంపై రాజీ లేని పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

భారత స్వాతంత్ర పోరాటం నుంచి ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి, విద్యా,ఉద్యోగ, ఉపాధి, గృహ సమస్యలపై విరోచిత పోరాటం చేసింది సిపిఐ అని దాని ఫలితంగానే అనేక చట్టాలను హక్కులను సాధించుకున్నామని అందుకే కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడుతుందన్నారు. దామాషా పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలని అలా చేస్తే కమ్యూనిస్టులకు రావాల్సిన ప్రాతినిధ్యం దక్కుతుందన్నారు.

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే నాటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ బ్యాంకుల జాతీయకరణ చేశారని ప్రభుత్వ రంగ సంస్థలు ఏర్పాటు చేశారని కానీ మోదీ ప్రభుత్వం లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ




సంస్థల ప్రవేటి కరణ, కార్పొరేట్ ల రుణాలను మాఫీ చేస్తున్న కేంద్రం వ్యవసాయ కార్మికుల రుణాలను ఎందుకు మాఫీ చేయడం లేదని నిలదీశారు.

కరీంనగర్ నగరంలో కమ్యూనిస్టు పార్టీకి కార్పొరేటర్ లేక పోయినప్పటికీ పేదల భూమి పంపిణీ చేపట్టిందని, ఇండ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇప్పించిందని, గుర్తు చేశారు. పేద ప్రజల కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర సిపిఐ కి కరీంనగర్ లో ఉందన్నారు. భవిష్యత్తులో సిపిఐ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని మతోన్మాద బీజేపీ కి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

ఈ సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు నగర కార్యవర్గ సభ్యులు గామినేని సత్యం, చెంచల మురళి, కసి బోసుల సంతోష చారి, మాడిశెట్టి అరవింద్, సత్యనారాయణ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు

# భరోసా కేంద్రాల సేవలు భేష్

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్**

**- ఘనంగా భరోసా కేంద్రం వార్షికోత్సవం**

కరీంనగర్, డిసెంబర్ 22 –

కరీంనగర్ జిల్లాలో భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.శివకుమార్ అన్నారు.

పోలీసు శాఖ మహిళా భద్రత విభాగం ఆధ్వర్యంలో రేకుర్తి– కొత్తపల్లి రోడ్డులో నిర్వహిస్తున్న భరోసా కేంద్రం మొదటి వార్షికోత్సవానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మాధక ద్రవ్యాలు, పిల్లలు, మహిళలపై వేధింపులు వంటి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. మహిళలు, చిన్నారులపై లైంగిక వేధింపుల నివారణకు, వేధింపులకు గురైన సమయంలో ఆదరణకు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని తెలిపారు. భరోసా కేంద్రాల్లో వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి సేవలు అందుబాటులో ఉన్నందున బాధితుల్లో ధైర్యాన్ని నింపుతాయని అన్నారు. కరీంనగర్ భరోసా కేంద్రంలో కేసులు తక్కువగా నమోదవడం మంచి విషయమని పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ఏడాది క్రితం ప్రారంభమైన భరోసా కేంద్రం ఎన్నో మైలురాళ్లను దాటిందని తెలిపారు. అనేక కేసుల్లో మహిళలకు చిన్నారులకు అండగా నిలిచి బాధితుల్లో ధైర్యాన్ని నింపిందని అన్నారు. బాధితులకు వైద్య, న్యాయ సహాయం అందించడం కౌన్సిలింగ్ ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం నింపి జీవితంలో ముందడుగు వేసేందుకు సహకరించడం భరోసా కేంద్రం ద్వారా సాధ్యమైందని తెలిపారు.

పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ మహిళలు, చిన్నారులు లైంగిక వేధింపులు, హింసకు గురైన సందర్భంలో బాధితులకు ఒకే చోట వైద్యం, న్యాయం, కౌన్సిలింగ్ వంటి వివిధ సేవలను అందించేందుకు కరీంనగర్ భరోసా కేంద్రం ప్రారంభించామని తెలిపారు. ఈ కేంద్రం ప్రారంభించినప్పటి నుండి ఇప్పటివరకు 47 పోక్సో, 13 అత్యాచారం కేసులు నమోదు చేశామని తెలిపారు. బాధితులకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించామని అన్నారు. కౌన్సిలింగ్




నిర్వహించి వారిలో మనోధైర్యాన్ని నింపడమే కాకుండా వివిధ రంగాల్లో ఉపాధి కల్పించేందుకు శిక్షణలు ఇప్పించామని అన్నారు. మహిళలు 18 సంవత్సరాలు లోపు ఉన్న బాల బాలికలు ఎవరైనా నేరుగా గాని, పోలీస్ స్టేషన్ ద్వారా భరోసా కేంద్రం సేవలను పొందవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, పోలీస్ అధికారులు, భవిత కేంద్రం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

కందుకూరు,




టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు శ్రీ రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం .రవి కుమార్ శ్రీ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలు గురించి వివరించారు. గణిత శాస్త్రం తన యొక్క తర్కం ద్వారా మనిషి యొక్క ఆలోచనను మెరుగుపరుస్తుందని, తద్వారా అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందని ప్రిన్సిపాల్ గారు ఈ సందర్భంగా తెలియజేశారు. మనిషికి క్రమశిక్షణ మరియు అభ్యసన నేర్చుకోవడానికి గణిత శాస్త్రం దోహదపడుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. గణిత శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి జి. శారద మాట్లాడుతూ గణిత శాస్త్రం విద్యార్థుల యొక్క చురుకుదనాన్ని పెంపొందించడానికి దోహదపడుతుందని. విద్యార్థుల యొక్క నిశిత పరిశీలన శక్తి అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్వి. శ్రీహరి, అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్, డాక్టర్ కె.వి. పద్మావతి, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో బాల్య వివాహ ముక్తాభారత్ పై అవగాహన సదస్సు

కందుకూరు, :



కందుకూరు పట్టణంలోని కేజీబీవీ నందు సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ బాలల సంరక్షణ విభాగాల ఆధ్వర్యంలో సిడిపిఒ కే ఉషారాణి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మికులు ఎక్కడైనా కనిపించినా 1098 కి కాల్ చేయాలన్నారు ఐ సి పి ఎస్ పిఒ సిహెచ్ సమతా మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన అనేక నష్టాలు కలుగుతాయని కావున బాలికలు ఈ విషయాలపై అవగాహన పెంచుకొని తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేసి బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు 2006 బాలల పై జరిగే వేధింపుల నిరోధక చట్టం 2012 బాలల హక్కుల గురించి చైల్డ్ హెల్ప్ లైన్ 1098 %బూా% 112గురించి వివరించారు ఈ కార్యక్రమంలో మేరీ సుజాత, కేజీబీవీ ప్రిన్సిపల్ స్వాతి , ఐసీడిఎస్ సిబ్బంది సుమ, లేబర్ ఆఫీసర్ ఎన్ హరిబాబు, కె రామారావు పి మేరీ సుజాత, రవాణా అధికారి టీవీఎస్ రాంబాబు, చైతన్య జ్యోతి ఎన్జీవో ప్రాజెక్టు కోఆర్డినేటర్ జి శంకరయ్య ఐసిడిఎస్ సూపర్వైజర్లు షకీలా సునీత పాల్గొన్నారు.


# శ్రీ చైతన్య స్కూల్ నందు దంత వైద్య శిబిరం

కావలి,



ఆలూరు స్వరూప్ కుమార్ రెడ్డి అధ్వర్యం లో సోమవారం రోజున కావలి కేర్ డెంటల్ హాస్పిటల్ నందు పనిచేస్తున్న డా. %వీణ%.మోన తేజ దంత వైద్య శిబిరం కావలి లో పుల్లారెడ్డి నగర్లో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ నందు దంత వైద్యం శిబిరం నిర్వహించారు. పిల్లలకి దంత వైద్యం చేసారు చేయించుకోవాల్సిన చికిత్స గురించి పిల్లలకి %ఉ% బృందం కి వివరించారు అక్కడ స్కూల్ ప్రిన్సిపాల్ %ా%. శివ కుమార్ %ఉ% అకాడమిక్ డీన్ వరుణ్ డానియల్ మరియు పాఠశాల సిబ్బంది సహకరించారు. యజమానానికి ధన్యవాదాలు అంటూ తెలిపిన కేర్ డెంటల్ డాక్టర్. డా.%వీణ%.మోన తేజ మరియు వారి బృందం అందులో భాగంగా %ా.=.ా% .ప్రేమచంద్ , %ా.=.ా%. కృష్ణ చైతన్య, సిబ్బంది కీర్తన తదితర్లు పాల్గొన్నారు.

అలాగే వాసు ఐ కేర్ నుంచి పి.వాసు (ఆప్తమాలిక్) సిబ్బంది ఎం. శిరీష తదితర్లు కంటి శిబిరం నిర్వహించి శ్రీ చైతన్య స్కూల్ లో పిల్లలకు కంటి చూపు శిక్షణ సంఘం గురించి కంటి శిబిరం పెట్టి పిల్లలకు మరియు అక్కడ యాజమాన్యానికి కంటికి సంబంధించిన సమాచారం గురించి తెలియచేసారు. ఈ సందర్భంగా పి.వాసు శ్రీ చైతన్య స్కూల్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.



# ఫలించిన కందుకూరు ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు కృషి

### రాళ్లవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 2 కోట్లు మంజూరు- గుడ్లూరు - తెట్టు మార్గంలో రాకపోకలకు ఇక ఇబ్బందులు తొలగినట్లే

కందుకూరు,
మండల కేంద్రమైన గుడ్లూరు నుండి తెట్టు వెళ్లే మార్గంలో రాళ్ల వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు నిధులు మంజూరు కావడం తో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి ఫలించిందని, ఈ మార్గంలో రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
భారీ వర్షాలు కురిసినప్పుడల్లా గుడ్లూరు మండలంలోని చెమిడిదపాడు - పోట్లూరు మధ్య రాళ్ళవాగు ఉదృతంగా ప్రవహించడం, గుడ్లూరు - కావలి మధ్య రాకపోకలు నిలిచిపోవడం ఈ సమస్య చాలా సంవత్సరాలుగా ప్రజలను ఇబ్బంది పెడుతోంది. అటవీ భూముల్లోని వరదనీరు ఈ వాగుకు చేరుతోంది. గత పాలకులు కూడా దీనిని పట్టించుకోలేదు. ఇటీవల దిత్వా తుఫాను సమయంలో కూడా ఈ వాగు పొంగడంతో రెండు రోజులపాటు రాకపోకలు ఆగిపోయాయి. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని నిశ్చయించుకున్న మన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఇప్పటికే అనేకసార్లు రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఉన్న నేలచప్టా స్థానంలో, బ్రిడ్జిని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు . ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కృషి ఫలితంగా రాళ్లవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి 2 కోట్లు రూపాయలు మంజూరయ్యాయి. దీనిపై ప్రభుత్వం తాజాగా పరిపాలన ఉత్తర్వులు ఇచ్చింది. రాళ్లవాగుపై ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందించే మనస్తత్వం నిధులను రాబట్టడంలో ఆయన చూపిస్తున్న చొరవను నియోజవర్గ ప్రజానీకం కొనియాడుతోంది.



# బిపియస్ ఐస్ క్రీం షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

కావలి :

కావలి పట్టణంలో అతి పెద్ద ఐస్‌క్రీమ్, స్వీట్స్,బేకరీని నూతన భవనంలో రూపొందించిన %దీూా%ను పున ప్రారంభించిన కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేతుల మీదగా సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి బెజవాడ ప్రకాష్ రావు దంపతులు,పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే పూజా కార్యక్రమంలో పాల్గొని,వ్యాపారం సక్రమంగా అభివృద్ధి చెందాలని, సంస్థ మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,కావలి ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించేలా ఇలాంటి వ్యాపార సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని బెజవాడ ప్రకాష్ రావు దంపతులకుసూచించారు. అనంతరం బెజవాడ ప్రకాష్ రావు దంపతులను ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా %దీూా% ద్వారా కావలి పట్టణ ప్రజలకు క్వాలిటీ ఐటమ్స్ స్వీట్స్,బేకరీని అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేని నిర్వాహకులు ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు,వ్యాపారవేత్తలు,అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు,
ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపినందుకు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో చేపట్టిన 200 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల గురించి లోకేష్ కి నాగేశ్వరరావు వివరించారు. కందుకూరుపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నందుకు, అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.
నియోజకవర్గ చరిత్రలో ఎప్పుడూలేనంతగా పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరుగుతుండడంపట్ల నారా లోకేష్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేను అభినందించారు. రాబోయే మూడేళ్లలో కందుకూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధంచేసి తనకు ఇవ్వాలని లోకేష్ ఎమ్మెల్యేకు సూచించారు.



ప్రతి పనిని తప్పక పూర్తిచేసేలా, నిధుల లభ్యతను బట్టి ప్రాధాన్యత క్రమంలో పనులు మంజూరు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కుమారులు అవినాష్, సందీప్ చదువులు, వారి భవిష్యత్తు ప్రణాళికల గురించి లోకేష్ ఎంతో ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. వారితో విలువైన విషయాలను పంచుకోవడమే కాకుండా, నిరంతరం ప్రజాసేవలో భాగస్వాములు కావాలని లోకేష్ సూచించారు.

# రహదారి, కల్వర్టుల నిర్మాణానికి నిధుల మంజూరు -రూ.60లక్షలతో అభివృద్ధి పనులు



ఆలమూరు, ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్ నుండి సంధిపూడి వరకు ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.37 లక్షలు, ఆలమూరులో మూడు కల్వర్టుల నిర్మాణానికి రూ.23 లక్షలు మంజూరు అయినట్లు ఆలమూరు మండల తెదేపా అధ్యక్షులు ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావు తెలియజేశారు. మండల కేంద్రమైన ఆలమూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద వారు మాట్లాడుతూ ఇప్పటికే నర్సిపూడి నుంచి కొత్తూరు సెంటర్ వరకు రహదారి నిర్మాణం పూర్తయిందని, కొత్తూరు సెంటర్ నుంచి నుంచి సంధిపూడి వరకు రహదారి అభివృద్ధి కోసం తాజాగా నిధులు మంజూరయ్యాయని వారు తెలిపారు. త్వరలోనే టెండర్లు పిలిచి ఆయా పనులు ప్రారంభించనున్నట్లు తెలియజేశారు. నిధుల మంజూరుకు కృషిచేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు సొసైటీ అధ్యక్షుడు వంటిపల్లి సతీష్. నాగిరెడ్డి వెంకటరత్నం, రామానుజుల శేషగిరిరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈదల నల్ల బాబు. తాడి శ్రీనివాసరెడ్డి. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేతా రాంబాబు, వక్కపట్ల లక్ష్మణరావు, చెల్లబోయిన శ్రీనివాస్, నాగ చక్రవర్తి, గుండుమల్ల వీర వెంకట రామారావు, ఇల్ల మారుతి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.



# గుడ్లూరు హైస్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

గుడ్లూరు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడ్లూరు నందు సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గణితంలో క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది. ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ గొప్పదనాన్ని నేటి ఆధునిక జీవితంలో గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను గూర్చి ,దాని అనువర్తనాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. గణితానికి భారతీయ గణిత శాస్త్రజ్ఞులు చేసిన కృషిని విద్యార్థులకు తెలియ తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు పి.వి రామ్మోహన్ అధ్యక్షతన జరిగినది .ఇందులో పాఠశాల ఉపాధ్యాయులు వి. మురళి,ఆర్. రవీంద్రారెడ్డి, బి. వెంకటేశ్వర్లు,బి. వి.ఎల్. నారాయణమూర్తి, ఏ. శ్రీనివాసరావు, కె .శ్రీనివాసరావు, ఎం. శ్రీనివాసరావు జి .మాల్యాద్రి,ఎం. మురళీ కృష్ణ, ఎం రాఘవేంద్ర పి దీప్తి పాల్గొన్నారు.

# టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు

కందుకూరు,


తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు జరిగినవి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రామానుజన్ ని ఆదర్శంగా తీసుకొని ఇష్టముతో కష్టపడి చదివి మంచి ఉన్నత స్థితికి వెళ్లాలని తెలిపారు. కళాశాల పౌరశాస్త్ర అధ్యాపకులు ఓరుగంటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లెక్కలు నిజజీవితంలో అంతర్భాగమని,గణితము లేని జీవనము ఉండదని రామానుజన్ గురించి అసమాన శక్తిసామర్థ్యాలకు, అరుదైన ప్రతిభకు రామానుజన్ నెలవెత్తు నిదర్శనమని తెలిపారు. అధ్యక్షత వహించిన గణిత అధ్యాపకులు బీవీ కాశీరత్నం రామానుజన్ గురించి విద్యార్థులకు వివరిస్తూ గణిత శాస్త్రము మనిషిగా అవతరిస్తే రామానుజన్లా ఉంటుందేమో! రామానుజన్ లేని గణిత శాస్త్రము అసంపూర్ణమని,గణిత శాస్త్రము అంతలా అతని జీవితంలో కలిసిపోయాయని, 1729 రామానుజన్ సంఖ్య యొక్క గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అధ్యాపక బృందము విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి "ఎమ్మెల్సీ బీద రవిచంద్ర" కు జిల్లా అధ్యక్షుడు పదవి చేపట్టడంతో మలిశెట్టివెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ సర్కిల్లో సంబరాలు

కావలి, :

నెల్లూరు జిల్లా టిడిపి సీనియర్ నాయకుడుఎమ్మెల్సీ బీద రవిచంద్ర కు నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంతో కావలి ఎంపీ రోడ్ లోఉన్న ఎన్టీఆర్ విగ్రహంవద్ద ఆదివారం రాత్రి బాణా సంచ కాల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు..రాష్ట్ర టిడిపి కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలను వేసిన మన్నవ రవిచంద్ర,బొట్లగుంట శ్రీహరి నాయుడు,పోతుగంటి ఆలేఖ్య,బొంత శ్రీనివాస్ యాదవ్,జినిగర్ల మనోహర్ యాదవ్, రమణయ్య యాదవ్, ఖలిల్,కిరణ్,మరియు టీడీపీ నేతలు. ఈ సందర్భంగా ప్రముఖ ఆర్యవైశ్య టిడిపినేత 30వ వార్డ్ టీడీపీ ఇంచార్జ్ గాదంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ కష్టకాలంలో జిల్లాలో టిడిపి పార్టీని తన భుజస్కందాలపై మోసిన వ్యక్తి బీద రవిచంద్ర అని అన్నారు. ఎల్లవేళలా పార్టీ నేతలకు అందుబాటులో ఉంటూ తన సహాయ సహకారాలు అందిస్తున్న బీద రవిచంద్ర కు జిల్లా అధ్యక్ష పదవి రావడం సంతోషంగా ఉందని,పార్టీ ని నమ్ముకొని ఉన్న కార్యకర్తలకు అండగా ఉంటూ,కావలి అభివృద్ధి లో బీద సోదరులు పాత్ర ఉందిఅని కొనియాడారు. జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని వక్తలు అన్నారు.

# వాకాటి ధనలక్ష్మికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

కావలి,

కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్య దర్శి తట్టవర్తి రమేష్ అత్తగారు వాకాటి ధనలక్ష్మి మృతి చెందడం పట్ల కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదివారం కావలి పట్టణంలోని జరతాపేట నార్త్ ప్రాంతంలో ఉన్న ధనలక్ష్మి నివాసానికి చేరుకుని ఆమె భౌతిక కాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ధనలక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వాకాటి ధనలక్ష్మి కుటుంబం సమాజంలో గౌరవనీయ స్థానాన్ని సంపాదించిందని, ధనలక్ష్మి గారి మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో భగవంతుడు వారికి మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు, బంధువులు, సన్నిహితులు తదితరులు పాల్గొని ధనలక్ష్మికి కన్నీటి నివాళులు అర్పించారు.

# ఆక్స్ ఫర్డ్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

కందుకూరు,
కందుకూరు పట్టణంలోని పామూరు రోడ్డులో ఉన్న బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ లో గణిత దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు మాట్లాడుతూ, గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. విద్యార్థులు గణితం పట్ల భయం వీడి, ఇష్టంతో నేర్చుకుంటే అద్భుతాలు సృష్టించవచ్చని సూచించారు. గణితం కేవలం సబ్జెక్టు మాత్రమే కాదని, అది మన దైనందిన జీవితంలో ఒక భాగమని ఆయన తెలిపారు.?సంస్థ డైరెక్టర్ జి. బాల భాస్కర్ రావు మాట్లాడుతూ, విద్యార్థులలో తార్కిక ఆలోచనా శక్తిని పెంపొందించడంలో గణితం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే గణిత సూత్రాలపై పట్టు సాధించాలని కోరారు.
?ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ గణిత నమూనాలు, పజిల్స్, మ్యాథ్స్ యాక్టివిటీలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ ప్రయోగాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ నరేంద్ర బాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బోయినపల్లి సర్పంచ్ ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మెన్, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు

బోయినపల్లి, డిసెంబర్ 22( ):- బోయినపల్లి సర్పంచ్ గా నల్లమోహన్ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం బోయినపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, మండల సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు, మర్లపేట సర్పంచ్ భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి సర్పంచ్ నల్లమోహన్ సన్మానించారు. ఈ కార్యక్రమం లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు కూస రవీందర్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నిమ్మ వినోద్ రెడ్డి తదితరులు వున్నారు






## జేగురుపాడు గ్రామంలో ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు.




కడియం
అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలతో రాష్ట్రాన్ని నడిపించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని కడియం మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ యాదవుల సతీష్ చంద్ర స్టాలిన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కడియం మండలం జేగురుపాడు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్టాలిన్ యువసేన ఆధ్వర్యంలో, అలాగే జగనన్న కాలనీలో స్థానిక యువత ఏర్పాటుచేసిన జగన్ పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సతీష్ చంద్ర స్టాలిన్ పాల్గొన్నారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలందరి ఆశీస్సులు వారికి ఎల్లప్పటికీ ఉండాలని కోరుతున్నామని, 2029లో ఆయన నాయకత్వంలో వైసీపీ పార్టీని గెలిపించి మరోసారి ముఖ్యమంత్రి అయ్యేందుకు ప్రజలంత దీవించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఆకుల సుధాకర్, నాగిరెడ్డి మోహన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగిరెడ్డి వీర శివాజీ, పుట్టా బుజ్జి, బళ్ల అన్నవరం, శాకా కిరణ్, బుడ్డిగ లక్ష్మణరావు, మారిశెట్టి నాగన్న, అంగర రాజు, చంద్రగిరి శంకరం, పినిశెట్టి దుర్గా ప్రసాద్, స్థానిక యువత, జగన్ అన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ స్ఫూర్తి తో పేదలకు సాయం అందిస్తా.

### -వైసీపీ జిల్లా కార్యదర్శి తాడాల చక్రవర్తి.

కడియం
ఇచ్చిన మాటకు కట్టుబడే నిజమైన నాయకుడు జగన్ అని వైసీపీ ప్రభుత్వ హయాంలో నవరత్నాలు అమలు చేసి జనం గుండెల్లో గూడు కట్టుకున్న జగన్ విజయ యాత్ర ఆపే శక్తి ఎవరికీ లేదని వైసిపి జిల్లా కార్యదర్శి తాడాల చక్రవర్తి తెలిపారు. కడియం మండలం, బుర్రిలంకలో వైసీపీ నాయకులు, కార్యకర్తల మధ్య జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. తమ నాయకుడు జగన్ ఆశయ సాధన కోసం నిరుపేదలకు టీవీసీ ట్రస్ట్ తరుపున తన వంతు సాయం అందిస్తానని చక్రవర్తి ఈ సందర్భంగా ప్రకటించారు. జగన్ పాలనలో నిరుపేదలకు ,డ్వాక్రా మహిళలకు ఆర్థిక సహాయాలు అందజేశారు అన్నారు. నిరుద్యోగ భృతి వేల మంది వాలంటీర్లకు ఉపాధి కల్పించారన్నారు. లక్షల మంది పేదలకు పెన్షన్ల,, ఇంటింటికి రేషన్ సౌకర్యం, విద్యార్థులకు ఫీజు రాయితీలు, మెరుగైన ఉచిత వైద్యం ఇలా ఎన్నో సదుపాయాలు అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా ఒక్క నిరుపేదకు సెంటు స్థలం ఇవ్వని పరిస్థితి గమనించాలని చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కొత్తపల్లి శివాజీ, తిరుమల శెట్టి శ్రీనివాస్, ఐతి లరెడ్డి తాతయ్య కాపు ,దేవరపల్లి సరిత రాణి, ఊటుకూరి శైలజ ,చింతపర్తి రాంబాబు, దాసరి శ్రీను, గణేశుల చక్రవర్తి, నూనె వరహాలు, రత్నం వెంకన్న బాబు ,తోపాటి దుర్గాజి, బిల్లుకుర్తి ముత్యాలరావు, చెరుకూరి రామకృష్ణ, గాడి శ్రీను ,ఆలమూరు శ్రీను, చెల్లుబోయిన ప్రసాద్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఆమె నేత్రాలు సజీవం

మద్దిశెట్టి అరుణమ్మ నేత్రదానం



కావలి, : తమ తల్లి నేత్రాలు సజీవంగా మరో ఇద్దరిలో ఉండి, వారికి చూపు కల్పిస్తున్నాయని తాము భావిస్తున్నామని ప్రముఖ బీజేపీ నాయకుడు మద్దిశెట్టి నరేంద్ర పేర్కొన్నారు. మద్దిశెట్టి నరేంద్ర తల్లి అరుణమ్మ ఆదివారం రాత్రి అకాల మరణం పొందారు. అప్పటి తమతో ఉల్లాసంగా గడిపిన తమ తల్లి అకాలమరణం పొందినప్పటికి సామాజిక బాధ్యతగా ఆమె నేత్రాలను దానం చేయడానికి నిర్ణయించి రెడ్ క్రాస్ బాధ్యులను సంప్రదించగా వారు ఏర్పాట్లు చేసారని ఆయన వివరించారు. మోడరన్ ఐ బ్యాంకు సిబ్బంది వేణుగోపాల్ అరుణమ్మ కార్నియాలను సేకరించారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు డి రవిప్రకాష్, కలికి శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ, మద్దిశెట్టి నరేంద్ర సోదరులు శ్రీనివాసులు, వంశీకృష్ణ ఇతర కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది కావలి రెడ్ క్రాస్ ద్వారా జరిగిన 156వ నేత్రదానమని వారు పేర్కొన్నారు.



## జగన్నాథపురం పాఠశాలలో గణిత శాస్త్ర కోవిధుడు రామానుజన్ జయంతి వేడుకలు

తర్లుపాడు మండలంలోని జగన్నాధపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నాడు భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి వేడుకలను (జాతీయ గణిత దినోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కశెట్టి జగన్ బాబు నాయకత్వం వహించారు. ముందుగాశ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించిప్రధానోపాధ్యాయులు జగన్ బాబు మాట్లాడుతూ, అతి చిన్న వయసులోనే గణిత శాస్త్రంలో ప్రపంచంగర్వించదగ్గ ఆవిష్కరణలుచేసినమహనీయుడు రామానుజన్ అని కొనియాడారు. ఎటువంటి అధికారిక శిక్షణ లేకుండానే క్లిష్టమైన సిద్ధాంతాలను, సమీకరణాలను రామానుజన్ సాధించారని వివరించారు. ప్రసిద్ధ సంఖ్య 1729 వెనుక ఉన్న విశిష్టతను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించి, వారిలో గణితం పట్ల ఆసక్తిని పెంపొందించారు. ప్రతి విద్యార్థి రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. శ్రీనివాస రామానుజన్ జీవితం మరియు ఆయన సాధించిన అద్భుతమైన విజయాల గురించి లోతైన అవగాహన కల్పిస్తుంది అని విద్యార్థులకు తెలిపారు ఈ కార్యక్రమంలోఉపాధ్యాయురాలు యం అనూష పాల్గొన్నారు

# రెడ్ క్రాస్ కు హెపటైటీస్ వాక్సిన్ సమకూర్చుతా -ఆర్డీ విల్సన్

### కావలి రెడ్ క్రాస్ ను సందర్శించిన ఏపీ తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్





కావలి
కావలి రెడ్ క్రాస్ కు కామెర్ల వ్యాధిని నిరోదించే హెపటైటిస్ వాక్సిన్ సమకూర్చుతానని, ఆ వాక్సిన్ ను సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో చదువుకునే విద్యార్థులకు వేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు సంస్కృత అకాడమీ చైర్మన్ ఆర్డీ విల్సన్ కోరారు. సోమవారం అయన కావలి రెడ్ క్రాస్ ను సందర్శించి, అక్కడ నిర్వహించే సేవల గురించి రెడ్ క్రాస్ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ డి శ్రీహరిరావు ఆహ్వానం మేరకు విజయవాడలోని ఏపీ రెడ్ క్రాస్ ప్రధాన కేంద్రాన్ని సందర్శించానని, ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, వైస్ చైర్మన్ పి రామచంద్రరాజు కావలి రెడ్ క్రాస్ సేవలను ప్రశంసించారని అన్నారు. తనవంతుగా కావలి రెడ్ క్రాస్ కు సహకరిస్తానని అన్నారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రిసత్యకుమార్ యాదవ్ తో మాట్లాడి ప్రభుత్వాపరంగా కొన్ని సదుపాయాలు అందేవిధంగా ప్రయత్నిస్తానని అన్నారు. రెడ్ క్రాస్ ప్రతినిధులు, సిబ్బంది ఆర్డీ విల్సన్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారపరెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, జనిగర్ల మనోహర్, బీజేపీ నేతలు కంచర్ల మురళీకృష్ణ నాయుడు, కె బ్రహ్మానందం, అంచిపాకు కమల, మందా కిరణ్ కుమార్, జలదంకి ఎంపిటిసి కె మాధవరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు.



కడియం
పరిపాలన లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి సంక్షేమ పథకాల ద్వారా పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను వినూత్నంగా నిర్వహిస్తున్న వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు అభినందనీయులని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ఆదివారం కడియం లో గిరజాల బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన 17 మెడికల్ కాలేజీల చిత్రపటాలను ప్రదర్శిస్తూ, అరటి పళ్ళు మరియు పువ్వులతో జగన్ చిత్రపటాన్ని వినూత్నంగా తీర్చిదిద్ది పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పేద విద్యార్థికి సైతం వైద్య విద్య అందాలనే సదుద్దేశంతో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చెయ్యాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వేణు డిమాండ్ చేశారు. అనంతరం వైసిపి కార్యకర్తలు అభిమానులు మధ్య భారీ కేక్ కటింగ్ చేశారు. మండలంలోని పలు గ్రామాలలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గురువుల ప్రేరణతోనే విద్యార్థులు లక్ష్యాలను నిర్ధారించుకుంటారు

### - విఎస్ యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు- ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

కావలి,
గురువుల ప్రేరణతోనే విద్యార్థులు తమ జీవిత లక్ష్యాలను నిర్ధారించుకుంటారని, తానూ గురువుల ప్రభావంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీలో ఫుడ్ ఫెస్టివల్‌తో పాటు మ్యూజిక్ షో ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల వంటకాలు సందర్శకులను ఆకట్టుకుని నోరూరించాయి. కాలేజీ ప్రాంగణమంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ శ్రీనివాసులు హాజరయ్యారు. ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ఆయన, విద్యార్థులు సిద్ధం చేసిన వంటకాలను పరిశీలించి రుచి చూశారు. వంటకాలు అత్యంత అద్భుతంగా ఉన్నాయని కొనియాడుతూ, విద్యార్థుల సృజనాత్మకతను



అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఆరోగ్యం, చక్కని ఆలోచన, సరైన భోజనం మనిషికి శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తాయని అన్నారు. ప్రశాంతంగా, ఇష్టమైన ఆహారం తీసుకోవడం వల్ల ఆలోచనా శక్తి పెరిగి జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి దోహదపడుతుందని చెప్పారు. కళాశాల స్థాయిలో ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో కొత్తదనం వెతకడం, కలిసి పని చేయడం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమాన్ని



చక్కగా నిర్వహించిన ఎమ్మెస్సార్ డిగ్రీ కాలేజీ యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని ప్రశంసించారు. ఈ ఫుడ్ ఫెస్టివల్%–%మ్యూజిక్ షోలో కాలేజీ ప్రిన్సిపాల్ తల్లపనేని ఉమ, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నలంద స్కూల్ సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి..

కావలి :
కావలి పట్టణం గాయత్రి నగర్‌లోని నలంద హైస్కూల్‌లో సోమవారం నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫేర్ ప్రాజెక్ట్ వర్క్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు తయారు చేసిన వివిధ శాస్త్రీయ నమూనాలు, పరిశోధనాత్మక ప్రాజెక్టులను శ్రద్ధగా పరిశీలించారు. ప్రతి ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆలోచన, శాస్త్రీయ దృక్పథాన్ని తెలుసుకుంటూ విద్యార్థులనుఅభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను, ఆలోచనా శక్తిని



పెంపొందిస్తాయని అన్నారు. చిన్న వయస్సులోనే శాస్త్రీయ ఆలోచనలు అలవర్చుకుంటే భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులుగా ఎదుగుతారని చెప్పారు. అలాగే విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తమ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థుల జీవితంలో



కీలకమని, వారిని సరైన దిశలో నడిపిస్తే సమాజానికి మంచి పౌరులు తయారవుతారని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా చిలుకూరిమాస్టారు.

కడియం అ



యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా కడియం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు , సీనియర్ యూనియన్ నాయకులు చిలుకూరి శ్రీనివాసరావు ఎంపికయ్యారు. యుటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నూతన కౌన్సిల్ ఎంపిక ఆదివారం రాత్రి తాళ్లపూడి మండలం బల్లిపాడు లో జరిగింది. జిల్లా నూతన కార్యవర్గంలో భాగంగా శ్రీనివాసరావును మరోసారి కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శ్రీనివాసరావు ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక పత్రికా ఉపసంపాదకులుగా కూడా వ్యవహరిస్తున్నారు. శ్రీనివాస్ ఎంపిక పట్ల యుటిఎఫ్ నేతలు సతీష్ రెడ్డి, పితాని సత్యనారాయణ, గండి స్వామి ప్రసాద్, ఆకుల వీర్రాజు అభినందనలు తెలిపారు.

విజేత



# ఎమ్మిగనూరు జిల్లా సాధన ఉద్యమం ఉదృతం-జే ఏ సి

**ఇది ఆరంభం మాత్రమే ప్రభుత్వం కి హెచ్చరిక.ఎ మ్మిగనూరు జే ఏ సిమానవహారం గా ఏర్పడి నిరసన తెలియజేసిన సి రంగయ్య. విద్యార్థి యువజన సంఘాలు**

ఎమ్మిగనూర్ డిసెంబర్ 22

ఎమ్మిగనూరు ను జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలి అని విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు ర్యాలీ, యెమ్మిగనూరు సోమప్ప కూడలి లో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు.ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ప్రకటించాలని, ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జేఏసీ నాయకులు రంగయ్య,రాజేష్ ,దేవదానం చార్లెస్ మాట్లాడుతూ ఆదోని కి వ్యతిరేకించడం లేదు కానీ ఎమ్మిగనూరు ప్రాంతం కూడా అభివృద్ధి చేయాలని జిల్లా గా యెమ్మిగనూరు ను ప్రకటించాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.ఎమ్మిగనూరు అన్ని రకాల వారినీ శాంతికి నిలయం వేల ఎకరాలు వ్యవసాయ సాగు భూములు ఉన్న ప్రాంతం నిరతరం త్రాగునీరు కలిగిన ప్రాంతం ప్రక్కనే తుంగభద్ర నది తీరం కలిగిన ప్రాంతం అన్ని మతాలకు ,కులాలకు అన్నదమ్ములుగా ఆత్మీయత కలిగిన ప్రాంతము మన యెమ్మిగనూరు అని తెలిపారు.ఎమ్మిగనూరు ప్రాంతం ని అనుకుని ఉన్న మంత్రాలయం,పత్తికొండ,ఆదోని కోడుమూరు వంటి నియోజక వర్గాలు అనుకోని మధ్యలో ఉన్న ప్రాంతం ఉన్న ఈ నియోజక వర్గంలోని ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు నిత్యం వలసలకు బాంబే, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుంది వలసలను నివారణ చేయవచ్చు జిల్లా కేంద్రానికి అనువైన ప్రభుత్వ భూములు బనవాసి లో వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యా కేంద్రాలు ఉన్నాయి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉంది. ఈ ప్రాంతంలో అనేక మంది చేనేతనను నమ్ముకొని చేనేతలు నివసిస్తున్నారు కానీ వారికి ఉపాధి లేక వారు నేత నేసిన వస్త్రాలకు స్పందన తగ్గిపోవడం వలన ఎక్కడో ఉన్న గద్వాల,సిరిసిల్ల వంటి వస్త్రాలకు బ్రాండ్ సంపాదించుకొంటున్నారు ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇదే బ్రాండ్ తో దేశ విదేశాలకు వస్త్ర వ్యాపారంగం కు ఆదరణ ఏర్పడుతుంది అని ఇక్కడ ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుంది అని తెలిపారు. త్రాగునీరు పుష్కలంగా ఉన్నాయి జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి ఆర్ డి యస్ కుడి కాలువ ద్వారా వ్యవసాయ సాగు నీరు కూడా అందుతుంది. అలాగే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే పక్కనే ఉన్నా మంత్రాలయం దేవస్థానం ఉన్నందున దేశంలో ఉండే అనేక భక్తులు వస్తుంటారు వెళు తుంటారు కానీ వారికి అన్ని రకాలుగా ఒక మహా నగరంగా ఏర్పాటు అవుతుంది అంతేకాక ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఆదోని ను పారిశ్రామికంగా అభివృద్ధి చెంది రెండు ప్రాంతాల మధ్య ప్రభుత్వ కార్యాలయులు ఏర్పాటు చేయడం ద్వారా రాబోయే రోజులలో ఎమ్మిగనూరు,ఆదోని జంటా నగరలుగా అభివృద్ధి అవుతాయి అన్నారు. అలాగే వెనుకబడిన





ఆలూరులో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి రైతాంగం కు లక్షల ఎకరాలు నీరు అందించాలి పత్తికొండ లో రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార రంగం అభివృద్ధి చేస్తే ఈ ఐదు ప్రాంతలు అభివృద్ధి అవుతాయి.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్షను పరిగణలోకి ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంతో పాటు ప్రక్కన ఉన్న ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు అభివృద్ధి చేయాలని. అలాగే ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు ఆదోనికోసంఅడుగుతున్నారు తప్పు లేదు కానీ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కూడా చొరవ చూపాలిఅనివిద్యార్థీ,యువజన,ప్రజాసంఘాలు గా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులుచార్లెస్,స్వామి,రాము, రాజోలెప్ప, నాని, గోవింద్,లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పివి రావు జయంతి వేడుకలు? ...

ఎమ్మిగనూర్ డిసెంబర్ 22

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక సంజీవయ్య నగర్ నందు మాల మహానాడు వ్యవస్థాపకుడు పివి రావు జయంతి వేడుకలను మాల మానాడు ఆధ్వర్యంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల నరసన్న, ఎద్దుల చెన్నయ్య, బుడిమెద్దుల రవిచంద్ర , రమేష్ కలిసి పూలమాలలు వేసిఘనంగానివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ఇచ్చిన హక్కును ప్రతి ఒక్కరూవినియోగించుకోవాలని, అది తెలియక మాలలు వెనుకబడి ఉన్నారని, అందుకే పివి రావు మాలల అభివృద్ధి కోసం



తన ఉద్యోగం కు రాజీనామా చేసి మాల కులము తరపున మాల మహానాడు ఏర్పాటుచేసి మాలల అభివృద్ధికి కృషిచేసిన మహానుభావుడు పివి రావు అని తెలిపారు. అంబేద్కర్ వెనుకబడిన వారి కోసం రాజ్యాంగంలో రాస్తే అది ఇప్పటికి కొంతమంది రాజ్యాంగ కొలువు గురించి తెలియక వెనకబడి ఉండాలని అలాంటి వారి కోసం ఇలాంటి గొప్ప మేధావులు వచ్చి ప్రజలకు తెలియజేయడం చాలా గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇలాంటి గొప్ప మేధావులు దేశంలో కొందరే ఉన్నారని ఇలాంటివారిని మనమందరంగుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన కృష్ణమ్మను కలిసిన టీడీపీ నాయకులు ఉలిగయ్య

డిసెంబర్ 22

ఆదోని మండలం కేంద్రంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, కౌతాళం మండలం అధ్యక్షులు సురేష్ నాయుడు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో ఆదోని కృష్ణమ్మ స్వగృహానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ ఆడపడుచు పార్టీని నమ్ముకొని కష్టసమయములో అండగా నిలబడి పార్టీ ఆదేశించిన కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న గుడిసె కృష్ణమ్మని కర్నూలు జిల్లా అధ్యక్షులుగా ప్రకటించిన టీడీపీ నేతలకు ధన్యవాదములు తెలియజేశారు. అలాగే కృష్ణమ్మ కు పూలమాల శాలువాతో సన్మానిస్తూ శుభాకాంక్షలు





తెలియజెశారు. అనంతరం వాహనాలతో బారీ ర్యాలీగా వెళ్ళి మహనీయులు పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహనికి గజామల వేసి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమములో నాయకులు టిప్పుసుల్తాన్, అల్లూరి వెంకటపతిరాజు, బోయ మారెప్ప, రామలింగ, సతీష్ నాయుడు, కాత్రికి చంద్ర, లక్కే గోవింద్ మరియు తెదేపా కుటుంబ సభ్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రపంచ ప్రఖ్యాత గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు

ఎమ్మిగనూరు డిసెంబర్ 22

శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన వేడుకల్ని గణిత దినోత్సవంగా స్థానిక నారాయణ పాఠశాలలో ఏ. జి. యం రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో విద్యార్థులు తయారుచేసిన నమూనాలు అందరినీ ఎంతగానో ఆకట్టు కున్నాయి ఇందులో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ కుమార్ మాట్లాడుతూ గణిత శాస్త్రంలో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందడం ఒక భారతీయుడిగా మనకెంతో ఆదర్శమని, గర్వకారణం అని అందరూ గణితాన్ని ఇష్టపడాలని ఈ సందర్భంగా తెలియజేశారుఈ కార్యక్రమంలోఏ.ఓ.జాకీర్ హుస్సేన్, జోనల్ కోఆర్డినేటర్ శ్రీహరి, ప్రియాంక, డీన్ గిరి ప్రసాద్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకుఅభినందనలు తెలుపుతూ గణిత దినోత్సవశుభాకాంక్షలు తెలిపారు.






# కెసిఆర్, జగన్....ఇద్దరూ ఫేక్ లీడర్లే!

## -బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి.అబద్దపు మాటలతో,నకిలీ నాటకాలతో అమాయకపు తెలంగాణా సమాజాన్ని మోసగించిన కెసిఆర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకాన్ని అభూతకల్పనలతో మోసగించి దోచుకున్న జగన్ రెడ్డి... ఇద్దరూ కూడా ఫేక్ లీడర్లే అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు.మరుగున పడిన తన రాజకీయ జీవితాన్ని పునరుజ్జీవనం చేసుకోవడానికి ప్రతీసారీ అటు చంద్రబాబు ని, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోషులుగా చిత్రీకరించి, తెలంగాణా పౌర సమాజాన్ని మోసగించి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న ఫాం హౌస్ పులకేశి కెసిఆర్ నిన్నటి రోజున తన మానస పుత్రుడు జగన్మోహనుడి జన్మదినాన్ని పురస్కరించుకొని చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు.

చంద్రబాబు అంటే కేవలం ఒక పేరు కాదు.. ఒక బ్రాండ్ అని, ఆయనపై విమర్శలు చేసే ముందు మీ స్థాయి ఏంటో లక్ష సార్లు ఆలోచించుకోవాలని హితవు పలికారు. చంద్రబాబు చరిత్ర సృష్టించే వారని, ఆయనను విమర్శించే వారు ఎప్పటికి చరిత్రలో నిలవరని ఎద్దేవా చేశారు.

కెసిఆర్ గారు చెప్పినట్లు ఫేక్ ఒప్పందాలు చేసుకున్నది, ఆయన శిష్యుడు జగన్ పెట్టిన ఇన్వెస్టర్ సమిట్లో అని తెలిపారు.చాలా రోజుల తరువాత నిద్ర లోంచి బయటకు వచ్చి క్రియాశీలకం అయ్యారు కదా, మర్చిపోయి ఉంటారని ఎద్దేవా చేశారు.

2023 మర్చిలో మీ ఫేక్ జగన్, ఒక ఫేక్ ఇన్వెస్టర్ సమ్మిట్ పెట్టాడు. 13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని అందరితో ఫోటోలు దిగాడు. ఆ ఒప్పందాలు చేసుకున్నది విశాఖ బీచ్ రోడ్డులో ఉన్న చైనీస్ నూడిల్స్ బండి వాడితో, ఆ వీడియో విపరీతంగా వైరల్ అయిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలని, ఇక చంద్రబాబు తెచ్చిన పెట్టుబడుల గురించి ఫాం హౌస్ లో ఉన్న మీకు, బెంగుళూరు ప్యాలెస్ లో ఉన్న మీ శిష్యుడుకి తప్ప, ప్రపంచం మొత్తం కనిపిస్తున్నాయని, ఒకసారి కళ్ళకు వైద్యం చేయించుకొని చూడటానికి ప్రయత్నించమని హితవు పలికారు.



ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిపిసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తొట్టంబేడు మండలం ప్రధాన కార్యదర్శి నాయకులు మణి,గాజుల భగత్, గంగానపల్లి రమేష్,సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్సిపాలిటీ ఆఫీస్ స్లాబ్ కి టెంకాయ కొట్టి చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి

బుచ్చిరెడ్డిపాలెం

వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయం భవన నిర్మాణానికి మూడవ స్లాబ్ వేస్తున్న నేపథ్యంలో మూడవ స్లాబ్ కి టెంకాయ కొట్టి పనులు ప్రారంభించిన బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మోర్ల సుప్రజ మురళి ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పునాదులకే పరిమితమైన ఈ మున్సిపల్ భవన నిర్మాణం గౌరవనీయులైన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో ఈ భవన నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ భవన నిర్మాణాన్ని పూర్తిచేయాలని, ఎమ్మెల్యే సూచించారని తెలియజేశారు... ఈ భవన నిర్మాణాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడతామని, ఈ భవన నిర్మాణం పూర్తయితే బుచ్చిరెడ్డిపాలెం ప్రజలకు మరింత సేవలు అందిస్తామని, ఈ భవన నిర్మాణాన్ని ఉగాది కల్లా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తీసుకొని రావాలనుకుంటున్నామని, కాబట్టి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి, పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, చైర్మన్ తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి .బాలకృష్ణ, వైస్ చైర్మన్లు ఎరటపల్లి వెంకట శివ కుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు నాగరాజు, రహమత్ భాష, బెలూమ్ మల్లారెడ్డి, పుట్ట లక్ష్మీకాంతమ్మ, తాళ్ల వైష్ణవి, టిడిపి నాయకుడు పటాన్ మహబూబ్ బాషా, కాంట్రాక్టర్ వెంకట శేషయ్య తదితరులు పాల్గొన్నారు....

# ఎమ్మెల్యేను కలసిన టీడీపీ జిల్లా కార్యదర్శి సునీల్ కుమార్

పలమనేరు

పలమనేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అమరనాథరెడ్డిని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు.తెలుగుదేశం పార్టీకికంచుకోట అయిన చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈసందర్భంగా శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సూచించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తవణంపల్లి మండలంనకు చెందిన వై.సునీల్ కుమార్ చౌదరి నియమితులయ్యారు. దీంతో తొలుత శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పలమనేరు పార్టీ కార్యాలయంలో తవణంపల్లి మండల నాయకులతో కలసి సోమవారం మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పార్టీ కల్పించిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో పార్టీకి చాలా మంది ప్రముఖులు పనిచేసిన చరిత్రను గుర్తించుకొని అందరి సమన్వయంతో పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. పార్టీలోని పెద్దల సలహాలు సూచనలతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ రవి ప్రసాద్,నాయకులు సమీర్ చౌదరి, శివకుమార్,ప్రకాష్, సువిష్,సురేష్,రెడ్డప్ప, బలరాంరెడ్డి తదితరులున్నారు.

# పలమనేరు యూటీఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

పలమనేరు,

పలమనేరు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టి.ఎఫ్) డివిజన్ ఆఫీసునందు సోమవారం మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా నాయకులు కృష్ణమూర్తి తెలిపారు.ఈ కమిటీలో మండల గౌరవ అధ్యక్షులుగా రామచంద్ర,అధ్యక్షులుగా భాస్కర్,ప్రధాన కార్యదర్శిగా సాలేహ,సహాధ్యక్షులుగా సుబ్రమణ్యం,రేవతి,కోశాధికారిగా ఆరిఫ్,కార్యదర్శులుగా శేఖర్,దేవిప్రియ, ఆనందాచారి, ప్రత్యూష,నరేంద్ర, నాగరాజు,జిల్లా కౌన్సిలర్లుగా హరిక్రిష్ణ,మంజుల రాణి, షణ్ముగం శెట్టి,రమేష్, మహిళా కన్వీనర్ గా ఇందిరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కాగా ఇందులో ఎన్నుకోబడిన సభ్యులు విద్యాభివృద్ధికి సంఘాభివృద్ధికి మరియు ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు







# యలమంచిలి ప్రవీణ్‌ని సన్మానించిన ఫిలిం సొసైటీ

తిరుపతి, డిసెంబర్ 22,

ఇటీవల సకల కళా వల్లభ అవార్డు గ్రహీత యలమంచిలి ప్రవీణ్ ని తిరుపతి ఫిలిం సొసైటీ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం .వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఏదో ఒక కళ లో నిష్ణాతులై ఉంటారని, అన్ని కళలలో రాణించడం ప్రవీణ్ ప్రత్యేకత అని అన్నారు. ఫిలిం సొసైటీ అధ్యక్షులు వైయస్ బాబు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గమనిస్తున్నానని ఆయన ప్రభుత్వ,విద్యా, సినీ,క్రీడా, సాంస్కృతిక, సేవ,ఆధ్యాత్మిక,వ్యాపార,వైద్య,వ్యవసాయ రంగం లాంటి కార్యక్రమాలలో ఆయన చెరగని ముద్ర వేశారని, ప్రతి రంగంలో ఆయనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫిలిమ్స్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సి ఆర్ కే శేషగిరిరావు,కోశాధికారి యు. ప్రసాద్ రావు, తదితర ఫిలిం సొసైటీ సభ్యులు పాల్గొన్నారు

# ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తా

## ఏపీ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్

శ్రీకాళహస్తి ,

ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని ఏపీ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అన్నారు. నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన చెంచరత్నం యాదవ్ ను తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్,తొట్టంబేడు మండల టిడిపి పార్టీ ప్రధానకార్యదర్శి ల ఆధ్వర్యంలో సోమవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చెంచరత్నం యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తాము ముందుండి పరిష్కరిస్తామని అన్నారు.శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికారులకు తమ ఎన్జీవో సభ్యులకు ఎటువంటి సమస్యలు ఎదురైన, వెను వెంటనే వాటిని పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా కార్యాచరణ చేపడతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

